


ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

మంగళవారం, 19 డిసెంబర్ 2023 8 పేజీలు

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి




## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం

-జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి




# వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,**

మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పలు సమస్యలపై వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ నెల 21 న హైదరాబాదులో జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం ఉన్నందున జిల్లా అధికారులు తమ శాఖలకు సంబంధించి సంక్షిప్త సమాచారాన్ని రేపటి లోగా అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో హాజరు శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని



అన్నారు.



పదవతరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం భీంపూర్ తహసీల్దార్ జె.నారాయణ గుండె పోటుతో మరణించినందున అధికారులతో కలిసి కలెక్టర్ రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీఓ స్రవంతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## -జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ద్వారా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేయడం



జరుగుతుందని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్‌తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. జీప్స్, టాటా మ్యాజిక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్. సమ్మయ్య, జి. మల్లేష్ లు ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కారణంగా తమకు ఉపాధి లేకుండా పోయిందని, తమకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని, జీవన భృతి ఇవ్వాలని, జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, లైట్ మోటార్ టాక్సీ వెహికల్ ఫిట్నెస్ చలానా మాఫీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం సిర్స గ్రామానికి చెందిన ధర్ని లస్మక్క తన భర్త పేరిట గ్రామ శివారు నందు పట్టా భూమి ఉందని, ఆయన మరణించినందున ఇట్టి భూమిని తన పేరిట విరాసత్ పట్టా చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని అశోక్ నగర్ కు చెందిన ఆంథోనీదాస్ తన తండ్రి ఆర్మీలో పని చేసినందున ప్రభుత్వం అందించిన భూమిని గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నామని, ఇట్టి భూమిని తన పేరిట ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లక్సెట్టిపేట మండలం జెండా వెంకటాపూర్ గ్రామానికి చెందిన నల్మాస్ లక్ష్మీనారాయణ తనకు గ్రామ శివారు నందు గల పట్టా భూమికి సంబంధించి పట్టా పాస్ బుక్ వివరాల సవరణ కొరకు టి.ఎం.33లో చేసుకున్న దరఖాస్తులు పరిశీలించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం క్యాతనపల్లి గ్రామానికి చెందిన మెరుగు రాజం తమకు గ్రామ శివారులో భూమి ఉందని, ఇట్టి భూమి ధరణి లో ఇండ్ల స్థలాలుగా చూపిస్తుందని, ఈ పొరపాటును సవరించి వారి పేరిట ఆన్ లైన్ లో నమోదు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన తౌటం నారాయణ మందమర్రి మండలం అందుగులపేట శివారులో గల తన భూమికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమిపై ఎలాంటి లావాదేవీలు జరగకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. యువ కళా సమితి సాహితీ సంస్కృతి సంస్థ ప్రతినిధులు తమ దరఖాస్తులో రంగస్థల కళాకారులు, సాహితీవేత్తలు, నృత్య కళాకారులు, జానపద కళాకారులకు నిలయమైన మంచిర్యాల జిల్లాలో ఒక కళావేదిక నిర్మాణానికి సహకరించి స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం దేవులవాడ గ్రామానికి చెందిన కోరట్ల రవీందర్ రెడ్డి తనకు గ్రామ శివారులో గల భూమికి సంబంధించి లావాదేవీలు చేసుకొనుటకు కోర్టు నుండి ఆర్డర్ అయి ఉన్నందున ఇట్టి భూమిని బ్లాక్ నుండి తొలగించాలని కోరుతూ



దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం 2వ జోన్ కు చెందిన ఎం. డి. అంకుషావలి పుట్టుకతో దివ్యాంగుడైన తాను పెద్ద పనులు చేయలేనని, తన కుటుంబాన్ని పోషించుకునేందుకు తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# కలశాల అభివృద్ధికి కృషి,ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ డిసింబర్ 18 సూర్య మేజర్ న్యూస్,**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కలశాల అభివృద్ధికి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ద్వారా 9 లక్షల పై చిలుకు విడుదలైన నిధులతో స్థానిక కలశాల ఆవరణలో విద్యార్థుల సౌకర్యార్థం మరుగుదొడ్ల,నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ముందుగా విద్యార్థులు, అధ్యాపకులు, కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి కలశాల పేరు తోపాటు తల్లిదండ్రుల ,పేరు నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అభిమానులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



---

# ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం

## -జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 18 డిసెంబరు సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో డిఆర్ఓ కదం సురేష్ తో కలిసి అర్జిదారులను నుంచి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లా కేంద్రానికి చెందిన జూపాక సుజాత తన భర్త మరణించాడని తనకు ఐదు సంవత్సరాల కూతురు ఉందని ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నానని ఉపాధి కల్పించాలని వినతి పత్రం అందించారు. సిర్పూర్ లోని న్యూ కాలనీకి చెందిన కాలనీవాసులు తమ కాలనీకి విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే విద్యుత్ ఏర్పాటు చేయాలని కోరారు. బెజ్జూరు మండలం ముంజంపల్లిలోని గ్రామ శివారులోని సర్వే నెంబర్ 43 లో తనకు సంబంధించిన మూడెకరాల విస్తీరంగల భూమి ఉందని తన తండ్రి నుండి కాస్తు చేస్తున్నామని అయినప్పటికీ పట్టా పాస్ బుక్ లేకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని గ్రామానికి చెందిన మడవి సుమలత కోరారు. మంచిర్యాల జిల్లా గౌతమి నగర్ కు చెందిన మీరాజుద్దీన్ తాను సేల్ డీడ్ కోసం కట్టిన మొత్తాన్ని అమ్మక ఒప్పందైన నేపథ్యంలో తిరిగి చెల్లించాలని కోరారు. తన వారసత్వ భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్ మంజూరు చేయాలని కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి గ్రామానికి చెందిన పోతురాజుల ప్రమీల దరఖాస్తు చేసింది. కాగజ్నగర్ మండలం నజురుల్ నగర్ లో పాఠశాల ఆసుపత్రి చర్చ్ పరిసర ప్రాంతాల్లో వైన్ దుకాణం ఉందని దానిని వేరే చోటికి మార్చాలని కాలనీవాసులు వినతిపత్రం అందించారు. ఆసిఫాబాద్ మండలం రవిచంద్ర కాలనీకి చెందిన గైని లక్ష్మి తాను డిగ్రీ పూర్తి చేశానని ఇద్దరు చిన్నపిల్లలు ఉండడంతో కుటుంబ పోసిన భారంగా మారిందని నూతన కలెక్టరేట్ లో ఏదైనా పని ఇప్పించాలని కోరింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# అదనపు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు

**నిర్మల్ ,డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ లో సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ ఆయన ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు చెందిన ఎంపీడీవోలు, తహసిల్దారులు, ఇతర అధికారులు ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వహిస్తూ జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు.



సూర్య
మంగళవారం,19 డిసెంబర్ 2023

# పర్యావరణ పరిరక్షణ ద్వారా జీవకోటి మనగడ

## జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్:**
జీవకోటి మనగడ పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నియంత్రణ ద్వారానే సాధ్యపడుతుందని జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం జిల్లాలోని



నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో భారత పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు చెందిన తెలంగాణ రాష్ట్ర నేషనల్ కోర్ లిలైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్‌లి సందేశంతో రూపొందించిన బట్ట సంచులను జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి. రాహుల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలందరూ పర్యావరణ మిత్ర బట్ట సంచులను వాడాలని తెలిపారు. పర్యావరణం, జీవకోటి మనుగడకు పెను ముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు పర్యావరణ మిత్ర బట్ట సంచులనే వినియోగించాలని, బజారుకు వెళ్లే ప్రతిసారి బట్ట సంచులను తీసుకెళ్లి మంచిర్యాలను సింగిల్ యూస్ ప్లాస్టిక్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని తెలిపారు. త్వరలో జిల్లాలో ఎంపిక చేసిన అన్ని యాజమాన్యాల గ్రీన్ కోర్ పర్యావరణ క్లబ్బులు గల ఉన్నత పాఠశాలలకు బట్ట సంచులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఏస్.యాదయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా సైన్సు అధికారి మధుబాబు, పర్యావరణ విద్య జిల్లా సమన్వయ కర్త గుండేటి యోగేశ్వర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## ...ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**ఆదిలాబాద్ డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్**
నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు,కలసి సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్,అన్నారు సోమవారం మండల కేంద్రములోని స్థానిక ఎమ్మెల్యే క్యాంప్



కార్యాలయంలో ముందుగా తను నూతనంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన,అనంతరం మొదటి సారిగా కార్యాలయానికి వచ్చిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి క్యాంపు కార్యాలయ వరండాలో మొక్కనాటి బాధ్యతలు స్వీకరించారు. అక్కడే నిర్వహించిన అధికారుల, ప్రజా ప్రతినిధులతో సమావేశంలో మాట్లాడారు .అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించింది ప్రజల వద్దకే ఎ ా ల న సాగించాలన్నారు. బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ కలసి కట్టుగా పనిచేసి మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి సంక్షేమం పాలన అందిద్దామని అన్నారు. నేను మీ అందరికీ ఎల్లవేళల అందుబాటులో ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎంపీపీ



తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి,ఎఎంసి చైర్మన్ రుక్మన్ సింగ్,మండల కన్వీనర్ నారాయన్ రెడ్డి, ఇచ్చోడ ఎంపీపీ నిమ్మల ప్రితం రెడ్డి,ఎంపీపీ సజన్ రాథోడ్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు తాహిర్,స్థానిక సర్పంచ్ సురేందర్ యాదవ్,సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,పెంట వెంకటరమణ,ముండే పాండురంగ్ ,వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు, వివిధ శాఖల చైర్మన్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

## -సామాన్యుడిలా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తపరీక్షలు చేయించుకున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,**
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వైద్యులకు సూచించారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సామాన్యుడిలా రక్త పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం రోగులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించాలన్నారు. డయాలసిస్ కోసం వచ్చి రోగులకు ప్రతిరోజు బ్లడ్ బ్యాంకులో అన్ని రకాల బ్లడ్ అందుబాటులో ఉంచాలన్నారు. గర్భిణీ స్త్రీలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. 108 వాహనాలను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జడ్పీటీసి ఉన్నప్పుడు మంజూరు.ఎమ్మెల్యే అయ్యాక పనులు ప్రారంభం.ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**బోథ్ డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,**
బోథ్ మండలంలోని దన్నుర్ గ్రామం నుండి నాగపూర్ వరకు బిటి రోడ్డుకు 2 కోట్ల 10 లక్షల రూపాయలు జడ్పిటిసి ఉన్నప్పుడు మంజూరు చేయించి.ఎమ్మెల్యే అయ్యాక రోడ్డ పనుల ప్రారంభిస్తున్నాని,ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు.సోమవారం అదే బిటి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను జెడ్పీటీసీ గా ఉన్నపుడు ఈ రోడ్డు మంజూరు చేయించానని గుర్తు చేశారు.గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.అనంతరం రెడ్డి సంఘ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోథ్ మండల ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలి

-పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్

**భైంసా,డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:** విద్యార్థులందరికీ ఉచిత బస్ పాసులు ఇవ్వాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) అధ్వర్యంలో భైంసా ఆర్టీసి డిపో మేనేజర్ అమృతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు



వాగ్మారే మహేందర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ అహంకారం,నియంతతం తారాస్థాయికి చేరడం విద్యార్థి,నిరుద్యోగుల,ప్రజల సమస్యలను గాలికి వదలడంతో అధికారం కోల్పోయిందన్నారు. అంతే కాకుండా ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు తాము అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా తగిన రకాల సౌకర్యాలు కల్పిస్తామని వారి సభల్లో,మ్యానిఫెస్టోలో ప్రచారం చేశారని గుర్తు చేశారు.అది నమ్మిన విద్యార్థులు,ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో బస్ ఛార్జీలు విపరీతంగా పెంచారని,కొన్ని సందర్భాల్లో పేద విద్యార్థులు బస్ పాస్ తీసుకునే స్తోమత లేక చదువుకు దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.బస్ పాస్ ఛార్జీలు తగ్గించాలని గతంలో పలు మార్లు ఉద్యమాలు నిర్వహించామని గుర్తు చేశారు.నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో అయినా లింగభేదం లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ జిల్లా నాయకులు రాజారాం, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

**నేరడిగొండ డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,** కడుపునొప్పి భరించలేక మనస్తాపం చెంది వివాహిత ఆత్మహత్య చేసుకున్న, సంఘటన మండలంలోని వాంకిడి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్టేషన్ హౌస్ అధికారి రాథోడ్ మారుతి తెలిపిన వివరాల ప్రకారం. మండలంలోని వాంకిడి గ్రామానికి చెందిన, తమ్మల అశ్విని 36 గత మూడు నెలలుగా నెలసరి సమయంలో కడుపునొప్పితో బాధపడుతుండేది. ఆసుపత్రిలో చికిత్స చేయించిన,ఫలితం లేకపోవడంతో,ఆదివారం రాత్రి ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్యకు పాలుపడిందని అన్నారు. మృతురాలికి భర్త ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారన్నారు. ఈ మేరకు మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు, నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20 సం . జైలు శిక్ష

**ఆసిఫాబాదు,డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ ఆసిఫాబాద్ జిల్లా సెషన్స్ కోర్టు, ప్రధాన న్యాయమూర్తి ఎం.వి రమేష్ తీర్పు ఇచ్చారు. డిస్ట్రిక్ లైసెనింగ్ ఆఫీసర్ కే.సాగర్ ఎస్.ఐ సి.ఎం.ఎస్ ఆసిఫాబాద్, సబ్ డివిజనల్ ఆఫీసర్ రాం సింగ్ తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి గుండి గ్రామంలో జరిగిన అత్యాచారం ఘటనలో ఆసిఫాబాద్ కి చెందిన వసంత్ (19 సం. )అనే వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపారు. పోలీసుల విచారణ అనంతరం సాక్ష్యాధారాలతో ఛార్జిషీట్ దాఖలు చేసి, ఫోక్సో కేసులో పోలీసులు సాక్ష్యులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసాద్ ప్రవేశపెట్టిన సాక్షుల విచారణ అనంతరం కేసు పూర్వపరాలను పరిశీలించిన అనంతరం, నిందితుడికి 420, 376(2)(3) ఐపిసి, ఫోక్సో చట్టం కింద సెక్షన్ 4 కింద 20 సం. జైలు శిక్ష, రూ.30 వేల జరిమానా విధించారు.

# సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం గుర్తింపు ఎన్నికలలో సిఐటియుని గెలిపించాలి- సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపు



**శ్రీరాంపూర్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:** సింగరేణిలో ఈనెల 27వ తేదీన జరగబోవు గుర్తింపు ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఐటియు తరపున ఎన్నికల ప్రచారం కోసం సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ సోమవారం శ్రీరాంపూర్ లోని ఆర్ కే 7లో ద్వారా సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. రాబోయే కాలంలో సింగరేణి సంస్థను పరిరక్షించుకోవాలి అంటే పోరాడే సంగం సిఐటియుని గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల గతంలో లక్ష మంది ఉన్న కార్మికులు నేడు 40 వేలకు తగ్గిపోయారని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సంఖ్య 22 వేలకు పైగా పెరిగిందని అన్నారు. ఓపెన్ కాస్ట్ లో గాని అండర్ గ్రౌండ్ మైన్స్ లో గాని ప్రైవేటీకరణ, కాంట్రాక్ట్ విధానాలు సింగరేణిలో అమలు కావడానికి గుర్తింపు సంఘాలుగా పని చేసిన యూనియన్లే కారణమని విమర్శించారు. టిఆర్ఎస్, ఐ ఎన్ టి యు సి, ఏఐటియూసీ అనుబంధ సంఘాల అసమర్థత వల్ల కార్మికులు అనేక హక్కులు కోల్పోయారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి 28 వేల కోట్ల బకాయిలు రాబట్టడంలో టీబీజీకేఎస్ సంఘం విఫలమైందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వము గతంలో సొంత ఇంటి కల నెరవేరుస్తానని హామీ ఇచ్చింది. మారుపేర్ల సమస్య, డిపెండెంట్ ల వయస్సు పరిమితిని పెంచడం, అలవెన్సులపై ఇన్కమ్ టాక్స్‌ను సింగరేణిలోని అధికారుల మాదిరి కార్మికులకు తిరిగి చెల్లించడం, విద్యా వైద్య సౌకర్యాలు మెరుగుపరచడం, సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కార్మికుల యొక్క పని భారాన్ని తగ్గించడం లాంటి ఏ సమస్యలు పరిష్కారం కాలేదు . ఈ సమస్యల పరిష్కారం చేయడంలో గుర్తింపు సంఘాలు విఫలమయ్యాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది కాబట్టి మిమ్మల్ని గెలిపిస్తే సమస్యలు పరిష్కరిస్తామని ఐఎన్టియూసీ వారు చెప్పడం హాస్యాస్పదం. గతంలో టిఆర్ఎస్ సంఘం ఇదే మాటలు చెప్పి మోసం చేసింది. 1998 నుండి ఇప్పటివరకు మూడుసార్లు గుర్తింపులో ఉన్న ఏఐటియుసి అనేక సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని అన్నారు.సిఐటియు గత అనేక సంవత్సరాలుగా కార్మికుల యొక్క రోజువారి సమస్యలపై పోరాటం చేస్తూ ఉంది . అలాగే కేంద్ర ప్రభుత్వ యొక్క ప్రైవేటీకన విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తున్నది. బొగ్గు బావుల పరిరక్షణ కోసం ప్రైవేటును అడ్డుకుంటున్నది. సిఐటియును గెలిపిస్తే సొంత ఇంటి కల నెరవేరుస్తాం. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా చెప్పారు. అవినీతికి అవకాశం లేకుండా కార్మికులకు సేవ చేస్తామని అన్నారు. ఈ ఒక్కసారి సిఐటియుకు అవకాశం ఇవ్వాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.సిఐటియు పోరాటాలు, విధానాలు నచ్చి అనేక మంది కార్మికులు సిఐటియు అనుబంధ సంఘం సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.ప్రకాష్, యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు బాలాజీ, బ్రాంచ్ కోశాధికారి చంద్రశేఖర్ , ఫిట్ సెక్రటరీ శ్రీధర్, శ్రీనివాస్, అజయ్ భగవనరెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ విద్యార్థుల వ్యవసాయ క్షేత్ర పర్యటన

**భైంసా,డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,** భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ సుభద్ర నిలయం పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులు సోమవారం వారి బోధనలో



భాగంగా వ్యవసాయ క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా రైతులు పాఠశాల విద్యార్థులకు వ్యవసాయంలో చేసే వివిధ రకాల పనులు,పంటల రకాలు మరియు నేలల రకాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు స్వయంగా పంట పొలాలలో వరి నాట్లు వేసే విధానాన్ని పరిశీలించి స్వయంగా నాట్లు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.దేవేందర్



మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ అభ్యసనం ద్వారా నేర్చుకున్న విషయాలు ఎక్కువ రోజులు గుర్తుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధలను ఆదుకోవడం సామాజిక బాధ్యత

-అనాధ పిల్లలకు ఆర్థిక సహాయం

**లక్షెట్టిపేట. సూర్య మేజర్ న్యూస్** అనాధ పిల్లలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జై భీమ్ యూత్ సొసైటీ సభ్యులు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొత్తకొమ్ముగూడెం జై భీమ్ యూత్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్టమస్, నూతన సంవత్సరం సందర్భంగా రామగుండంలోని తాబిత ఆశ్రమం పిల్లలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జై భీం యూత్ సొసైటీ సభ్యులు వారి మిత్ర బృందంతో పాటు బైరం జోసెఫ్, బొల్లం వంశీ, గుమ్మడి దినకర్, అలుగుసూరి నరేష్, తీగల సునీల్, సూర జాన్, బైరం ప్రిన్స్, బైరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్






**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్18,సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 27 దరఖాస్తులు వచ్చాయని,జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. ప్రజావాణి అర్జీలకుప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులనుఆదేశించారు.ప్రజావాణి వినతుల పై ప్రజావాణి సైట్‌లో పూర్తి వివరాలు అప్లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 110 స్వయం సహాయక సంఘాలకు 12 కోట్ల చెక్కు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్18,సూర్య మేజర్ న్యూస్**

కోట్ల రూపాయాల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణ చెక్కును అందజేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. సోమవారం ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఆద్వర్యంలో మెగా ఎస్‌హెచ్‌జీ లోన్ మేళా కు ముఖ్య అతిథిగా జిల్లా పాలనాధికారి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రసంగించారు.స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మెగా లోన్ మేళా ఎంతో ఉపయోగ పడుతుందని మహిళలు దీనిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఆయా రంగాలలో ఎదగాలని అన్నారు.ఈ సందర్భంగా 110






ఎస్‌హెచ్‌జీ గ్రూప్ లకు 12 కోట్ల బ్యాంక్ రుణ చెక్కులను ఆయా మండలాల నుండి వచ్చిన సంఘాల వారిగా అందజేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీజీఎం శంకర్ హిమ్రాన్, ఏ జి యం శివ కోటయ్య, డిఆర్‌డిఓ. విజయలక్ష్మి, ఆర్‌డిఓ. చంద్రశేఖర్, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఎలాంటి సంఘటనలు, జరగకుండా ప్రధానోపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలి

**- సమయానుసారం మెనూ ప్రకారం రాగి జావా బ్రేక్ ఫాస్ట్‌గా విద్యార్థులకు అందించాలి**

**- కెజీబివిలో విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించుకొనుటకు తీసుకుంటున్న చర్యలు పై సమీక్ష**

**-జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్.**




**నిర్మల్ ప్రతినిధి,డిసెంబర్18,సూర్య మేజర్ న్యూస్**

పిల్లల్లో విద్యాసామర్థ్యాలను పెంచడానికి ఒకటి నుండి 5వ తరగతి విద్యార్థులకు తొలిమెట్టు, 6 నుండి 9వ తరగతి వారికి ఉన్నతి, పదవ తరగతి వారికి లక్ష్య అనే ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించి అన్ని పాఠశాలలో ప్రవేశపెట్టడం జరిగిందని అందుకు ఉపాధ్యాయులు పిల్లలు ప్రతి సబ్జెక్టులో ప్రతిభ కనబరచడం కొరకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈనెల 12 నుండి 10, జనవరి వరకు 'అకాడమిక్ బబుల్ ' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ధారాళంగా చదవడం,రాయడం, విషయాల వారి పూర్వ భావనల జ్ఞానాన్ని పెంపొందించి అభ్యసన ఫలితాలను సాధించడానికి జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.పాఠశాల విద్యాశాఖ రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా స్కూల్ వివరాలు అప్లోడ్ చేయాలన్నారు.19 మండలాల మండలాధికారుల ను పాఠశాల స్థితిగతులు , విద్యార్థుల వివరాలు, అభ్యాసన సామర్థ్యాల పై అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ , అన్ని మండలాల హెడ్మాస్టర్‌లు మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పైరవీల పరిమితమైన సంఘాలను ఓడించి ఉదయించే సూర్యునికి ఓటు వేయండి

**-సిఐటీయు నాయకులు**

**మందమర్రి టౌన్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

గెలిచిన యూనియన్లు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా, స్ట్రక్చరల్ సమావేశాలను మూలకు పడేసి పైరవీల సమావేశాలకే పరిమితమైన సంఘాలను ఓడించి ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేయాలని సిఐటీయు సంఘం నాయకులు నాగరాజు గోపాల్ కోరారు. సోమవారం కేకే ఓసీపి సెక్రెటరీ మేడి రాయమల్లు ఏర్పాటు చేసిన సమావేశంలో నాగరాజు గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వా సంఘాల అనుకూలంగా యూనియన్లు గెలవాలనే స్వార్థంతో ఎన్నికలను వాయిదా వేయిస్తున్న తీరును గమనించి కార్మికులు తీర్పును ఇవ్వాలని కోరారు. కార్మికుల్లో ఉదయించే సూర్యుడు సిఐటీయు గురించి చర్చ వాతావరణం జరుగుతుందని, ఈసారి గెలుపు తప్పదని మీరందరూ గెలుపులో భాగస్వామ్యం కావాలని కార్మికులను కోరారు. ఒక యూనియన్ నుండి ప్రభుత్వం అధికారంలో ఉందని చేరే కార్మికులు కాకుండా సిఐటీయు కార్మికుల కోసం చేస్తున్న పోరాటాలను ఆలోచిస్తున్న మేధావి వర్గం అలోచించి నిస్వార్థంగా సిఐటీయు సంఘం లోకి వస్తున్నారని, ఈ మేరకు మహమ్మద్ అరిఫ్ ఆధ్వర్యంలో సర్వే డిపార్ట్మెంట్ నుండి సర్వేయర్ సదానందం, చైన్ మెన్ యూసుఫ్ ఖాన్, గుండేటి శ్రీధర్ లు యూనియన్ లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు వెంకట స్వామి, కార్యదర్శి అల్లి రాజేందర్, చైతన్య రెడ్డి, లింగాల రమేష్, ఓసి కార్మికులు పాల్గొన్నారు.



## స్థానికులకే ఉద్యోగ అవకాశం కల్పించాలి

**-సిఎం కు వినతి పత్రం అందజేసిన వివేక్**

**మందమర్రి టౌన్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

ఎన్నికల ముందు యువతకు ఇచ్చిన వాగ్దానం మేరకు చెన్నూర్ ఎమ్మెల్యే డా. జి.వివేక్ వెంకటస్వామి యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ మేరకు సింగరేణి పవర్ ప్లాంట్‌లో, సింగరేణి గనుల్లో ఒప్పంద ప్రాతిపాదికన ఇస్తున్న ఉద్యోగాలను స్థానికులకే ఇప్పించాలని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. పెద్దపల్లి ఎంపీ గా వున్నప్పుడు స్థానికులకు సింగరేణి ప్రభావిత ప్రాంతాల ప్రజలకు సంస్థ లో ఉద్యోగాలు ఇవ్వాలని తీసుకొచ్చిన జీఓను గత ప్రభుత్వం అమలు చేయకపోవడంతో స్థానిక నియోజక వర్గ యువతకు అన్యాయం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే డా. జి.వివేక్ వెంకటస్వామి సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.



## గుట్ట వీరన్న ఆలయంలో బీజేపీ నాయకుల పూజలు

**అనిర్మల్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నాయుడువాడ గుట్టవీరన్న, సంజీవాంజనేయ ఆలయంలో మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం పురస్కరించుకొని బీజేపీ నాయకులు సోమవారం మొక్కులు చెల్లించారు. కౌన్సిలర్ సాదం స్వప్న, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్ ఆలయంలో నూటొక్క మెట్లకు కొబ్బరి కాయలు కొట్టి శివ లింగానికి అభిషేకం చేసి పూజలు జరిపారు.ఇందులో పట్టణ ఉపాధ్యక్షుడు ప్రమోద్, యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు భరత్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో మహిళలకు ఆటల పోటీలు





**మందమర్రి టౌన్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. సోమవారం స్థానిక సిఈఆర్ క్లబ్ లో మహిళలకు నిర్వహించిన పోటీలకు ముఖ్య అతిథిగా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొని త్రో బాల్, బాల్ ఇన్ బాస్కెట్, బాంబే బ్లాస్ట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆటల పోటీలలో గెలిచిన మహిళలకు డిసెంబర్ 23 న సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహించే సింగరేణి దినోత్సవ వేడుకలలో పోటీల్లో విజయం సాధించిన మహిళలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ ఆటల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పెద్ద ఎత్తున స్థానిక మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివై పిఎం ఎండి ఆసిఫ్, సంక్షేమ అధికారులు భార్గవ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇంటి నంబర్లు ఇస్తున్న ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ అధికారుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి -సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్

**ఆసిఫాబాద్ ,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటి నంబర్ల ఇస్తున్న గ్రామ పంచాయతీ అధికారుల పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్(లోకల్ బాడీ) వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం.దినకర్ జిల్లా కమిటీ సభ్యులు గోదిసెల.కార్తిక్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఎలాంటి ఇంటి నిర్మాణాలు లేకుండా ఎలాంటి అనుమతులు లేకుండా సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు ఇంటి నంబర్లు ఇస్తున్నారని ఆరోపించారు అంతే కాకుండా జిల్లాలో అక్రమ వెంచర్లకు %దీణ్రూ%. నాల అనుమతులు లేకుండా కూడా ఇంటి నెంబర్ల బై నొంబర్లు కేటాయిస్తున్నారని అలాంటి వాటి పై వెంటనే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రుణమేళ

**కుబీర్ ,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సోమవారం రుణమేళ కార్యక్రమాన్ని నిర్వహించారు.కుబీర్ మండలానికి చెందిన 2.44 కోట్ల చెక్కును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాని చేతులమీదుగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు,చిరు వ్యాపారులు మరియు మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి,బ్రాంచ్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



## భీమిని,వీగాం గ్రామంలో ప్రభుత్వ వరి కొనుగోలు ప్రారంభించిన ఎంపీపీ మాధవరపు సృజననర్సింగరావు



**బెల్లంపల్లి,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు భీమిని మండలంలోని వీగాం గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎంపీపీ మాధవరపు సృజననర్సింగరావు పీ ఏ సీ ఎస్ చైర్మన్ నారాయణ, కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాకేష్ శర్మ,సర్పంచ్ తులసిబాయ్ రామగౌడ్, డైరెక్టర్ తనుగుల శంకర్, సర్పంచ్ అంజన్న, జజ్జరెల్లి సర్పంచ్ సునీతబాణేష్,మాజీ ఎంపిటిసి దుర్గం ప్రభాకర్,రాజాగౌడ్, డాక్టర్ సత్యం,బీరయ్య ,పోషం,పెద్దన్న, మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్,సత్తయ్య, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్నెపల్లి మండలంలోని ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**బెల్లంపల్లి,డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు కన్నెపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ని వరి కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎంపీపీ మాధవరపు సృజననర్సింగరావు, పి.ఎ.సి.ఎస్ చెర్మన్ నారయణ, కార్యక్రమంలో వైస్ ఎంపిపి రాకేష్ శర్మ, కన్నెపల్లి ఉపసర్పంచ్ వెంకటేష్,సీనియర్ నాయకుడు శ్రీహరి రావు,నరహరి పంతులు,కో-ఆప్షన్ మెంబర్ అంకూస్,ఎంపీడీవో, ఎమ్మార్వో, ఎస్ ఐ,ఎంపిటిసి భారతిసంతోష్, స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కన్నెపల్లి యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజలకు అండగా ఉంటా: మాజీ మంత్రి



**నిర్మల్ , డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలకు, కార్యకర్తలకు అండగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతానని మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం అన్నారు. లక్ష్మణచంద మండలంలో ని బోరిగాం, నిర్మల్ మండలంలోని ఏల్లపెల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. స్థానిక ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడారు. ఏ సమస్య ఉన్నా ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చునని మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## విద్యార్థిని కుటుంబానికి నష్టపరిహారం ఇవ్వాలి'



**నిర్మల్ , డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

రాగిజావ లో పడి విద్యార్థిని మృతి చెందిన ఘటనకు సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నిర్మల్ పట్నంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదులో కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి విలాస్ మాట్లాడుతూ విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి నష్ట పరిహారం చెల్లించి ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని తెలిపారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన అదనపు కలెక్టర్



**నిర్మల్ , డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా నియమితులైన ఫైజాన్ అహ్మద్ సోమవారం కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ను జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీలు, మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

## డిసిసిఅధ్యక్షుడిని కలిసిన గ్రామస్తులు

**నిర్మల్ , డిసెంబర్ 18,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ రూరల్ మండలం ముజ్గి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తప్పకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చినట్టు తెలిపారు.

సూర్య



# కార్మికుల పక్షాన పోరాడుతున్న చుక్క గుర్తుకే ఓటు వేయండి

## ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య

**మందమర్రి టౌన్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్.**

డిసెంబర్ 27వ తారికున జరుగు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతున్న చుక్కగుర్తుకే మీ అమూల్యమైన ఓటువేసి ఏఐటీయూసీ సంఘాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం మందమర్రి ఏరియా కేకే5 గనిపై రెండవ షిఫ్ట్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జాయింట్ సెక్రటరీ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏఐటీయూసీ అడిషనల్ జనరల్ సెక్రటరీ మిర్యాల రంగయ్య, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ 1964 లో కామ్రేడ్ విట్టల్ రావు యూనియన్ అధ్యక్షులుగా ఉన్న హయాంలో లాభాల బోనస్ సాధించిన ఘనత ఏఐటీయూసీ సంఘానిదని గుర్తు చేశారు. 21/02/2000 ఒప్పందం ప్రకారం మున్సిపల్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులకు 10%ఇంటి కిరాయి, ఎస్డిఎల్ ఆపరేటర్లకు 4 వ క్యాటగిరి నుండి 5,6వ క్యాటగిరి డి గ్రేడ్, సి గ్రేడ్, బి గ్రేడ్ వరకు ఇప్పించామని తెలిపారు. స్ట్రక్చర్ సమావేశం ద్వారా గుర్తింపు సంఘంగా అనేక హక్కులు సాధించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా నాయకులు బానోత్ నాగేష్, జెట్టి మల్లయ్య, పిట్ సెక్రటరీ దేవసాని సాంబయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ప్రేమ్ లాల్, ఇంచార్జి మేకల సంతు, కాసం సమ్మయ్య, సాదుల సంపత్, గోవిందుల రమేష్, షిఫ్ట్ ఇంచార్జి శ్రీకాంత్, నాగేశ్వరావు, అజయ్, దినేష్, అసంపెల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుడు జగదీశ్వర్ పై సస్పెన్షన్ వేటు

-విచారణ నిమిత్తం జిల్లా పరిషత్, ఉన్నత పాఠశాలను సందర్శించిన. డిఈఓ

-అటీచర్ మాకొద్దని జిల్లా అధికారి,ముందు ఆందోళన చేపట్టిన విద్యార్థులు

**నేరడిగొండ డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్,**





మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న, ఉపాధ్యాయుడు జగదీశ్వర్ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆయన పై సస్పెన్షన్ వేటు పడింది వివరాలకు ప్రకారం మూడు రోజుల క్రితం గత కొన్ని రోజుల నుండి ఉపాధ్యాయుడు జగదీశ్వర్ విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపిస్తూ తరగతి గదులను బహిష్కరించి పాఠశాల ఆవరణలో నిరసనకు దిగారు. ఉపాధ్యాయుడు జగదీశ్వర్ ను తొలగించాలని, పట్టుబట్టారు ఎంఈఓ భూమారెడ్డి, కల్పించుకొని జిల్లా ఉన్నత అధికారి దృష్టికి ఇట్టి విషయాన్ని తీసుకెళ్తానని, నచ్చ చెప్పడంతో పిల్లల శాంతించారు. సోమవారం డిఈఓ ప్రణీత, ఎంఈఓ భూమా రెడ్డి లు కలసి విచారణ చేపట్టారు, పిల్లల తల్లిదండ్రులతోపాటు ఎస్ఎంసి కూడా అడిగి తెలుసుకున్నారు. కిషోర్ హిందీ టీచర్ జగదీష్ ల పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలు మరోసారి తరగతి గదులను బహిష్కరించి,ఆందోళన చేపట్టారు. ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని. పిల్లల పోషకులు, ఎంఇఓ తోపాటు ప్రధానోపాధ్యాయురాలికి, వినతిపత్రాన్ని అందజేశారు. మా పిల్లల భవిష్యత్తు దృశ్య ఉపాధ్యాయుల పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో జిల్లా కేంద్రంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వారిని ఇక్కడ విధుల్లో ఉంచి మా పిల్లల భవిష్యత్తు నాశనం చేయకండి అని మోర పెట్టుకున్నారు. పాఠశాల నుంచి ఇద్దరు ఉపాధ్యాయుల పై వెంటనే చర్యలు, తీసుకోవాలని పోషకులు పట్టుబట్టడంతో, స్పందించిన డీఈఓ ప్రణిత,ఉపాధ్యాయులు కిషోర్ ను డిప్టేషన్ కు పంపిస్తు, మరొకరు జగదీష్ పై సస్పెన్షన్ వేటు వేశారు.

# మార్కెట్ కమిటీ నిధుల సమాచారం కొరకు అర్జీ

**కుబీర్,డిసెంబర్ 18 మేజర్ న్యూస్,**

కుబీర్ మండల సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ సాప పండరి సోమవారం రోజున మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి గంగన్నకు వ్యవసాయ మార్కెట్ ఆఫీసునకు 2020వ సంవత్సరం నుండి 2022వ సంవత్సరం వరకు ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల వివరాలను ఆ నిధులతో చేసిన అభివృద్ధి పనులు,అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ నందు పనిచేసే హమాలీల వివరాలు మరియు వారికి చెల్లించే జీతభత్యాల వివరాల గురించి సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ తన అర్జీ దరఖాస్తు పట్ల సానుకూలంగా స్పందించారని అన్నారు.

# కల్లూర్ గ్రామంలో ప్రారంభమైన దత్త జయంతి ఉత్సవాలు

**కుంటాల,డిసెంబర్ 18 మేజర్ న్యూస్,**



కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో గల సుప్రసిద్ధ సాయిబాబా ఆలయంలో సోమవారం రోజున శ్రీ దత్త వెంకట సాయి సేవా సమాజం ఆధ్వర్యంలో దత్త జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన,సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం మారు మ్రోగిపోయింది. ఈనెల 26న జాతర మరియు పల్లకి సేవతో దత్త జయంతి ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# గ్యారేజ్ లో చోరీ

## ... నిందితులను పట్టుకున్న పోలీసులు

**కుంటాల,డిసెంబర్ 18 మేజర్ న్యూస్,**

కుంటాల మండలంలోని అంబకంటి గ్రామంలో గల హార్వెస్టర్ గ్యారేజ్ నుండి విడిభాగాలను దొంగతనం చేసిన వ్యక్తిని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. వెంకూర్ గ్రామానికి చెందిన శీలం రవి అనే వ్యక్తి ఆదివారం రాత్రి సమయంలో గ్యారేజ్ లో చేరబడి 10 వేల విలువైన విడిభాగాలను దొంగిలించాడు. గ్యారేజ్ యజమాని ఫిర్యాదు మేరకు రవిని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడు రవిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు కుంటాల మండల ఎస్సై హన్మండ్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో .....

## ఆదిలాబాద్ రిమ్స్ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు శిక్షణ డాక్టర్లు మృతి

**ఆదిలాబాద్, డిసెంబర్ 18 మేజర్ న్యూస్,**

ఆదిలాబాద్ రాజీవ్ గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (రిమ్స్)లో చదువుతున్న ఇద్దరు యువ వైద్యులు సోమవారం రోడ్డు ప్రమాదంలో మరణించారు. వివరాల్లోకెళితే.. ఆదిలాబాద్‌లో ఎంబీబీఎస్ 3వ సంవత్సరం చదువుతున్న ఆరుగురు విద్యార్థులు మహారాష్ట్రలోని పండరీకోడ ప్రాంతంలోని ఆదివారం రాత్రి దాబాకు హోటల్ కు భోజనం కోసం బైక్ పై వెళ్లారు. అక్కడి నుంచి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, ఇద్దరు శిక్షణ వైద్యులు వరంగల్ కు చెందిన దేవిడ్‌రాజు,తోపాటు విజయవాడకు,చెందిన బాల సాయి, ఇద్దరూ కూడ అక్కడికక్కడే మృతి చెందారు.. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తెలిపిన వివరాల ప్రకారం, శిక్షణలో ఉన్న ఆరుగురు వైద్యులు పంద్రాకోడ కు మోటార్‌సైకిల్‌పై బయలుదేరినట్లు తెలిపారు, వారిలో ఇద్దరు ఆదిలాబాద్‌కు తిరిగి వస్తుండగా సంఘటన లో మృతి చెందారు. మిగిలిన నలుగురు సురక్షితంగా ఉన్నారన్నారు మృతదేహాన్ని చూసి బంధువులు, స్నేహితులు, బంధువుల, రోదనలు మిన్నంటాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పంద్రకోడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ఇద్దరి మృతదేహాలను మధ్యాహ్నం ఆదిలాబాద్ రిమ్స్ కు తీసుకొచ్చామని, అక్కడి నుంచి మృతదేహాలను స్వగ్రామాలకు తరలించనున్నట్లు ఆయన తెలిపారు. అంతకుముందు ఆదిలాబాద్ అసెంబ్లీ సభ్యుడు పాయల్ శంకర్ కూడా పంద్రకోడకు చేరుకుని మృతి చెందిన యువకుల పోస్టుమార్టం వివరాలను తెలుసుకుని మృతదేహాలను ఆదిలాబాద్‌కు తరలించాలని అధికారులను ఆదేశించారు. పోస్ట్‌మార్టం పూర్తయిన తర్వాత, ఈ మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో మరణించిన శిక్షణ డాక్టర్ ఇద్దరు మృతదేహాలను రిమ్స్ మెడికల్ కాలేజీకి తీసుకురాగా, అక్కడ ప్రొఫెసర్లు,రిమ్స్ లో తోటి శిక్షణ డాక్టర్లు వారికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బంధువులు, తోటి వైద్యులు బోరున విలపించారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, ప్రొఫెసర్లు డాక్టర్ ఇద్రిస్ అక్బానీ, డాక్టర్ అశోక్ తదితరులు మృతదేహాలను సందర్శించి మృతుల కుటుంబ సభ్యులను ప్రమార్శించారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్ మెడికల్ కాలేజీ కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవల జూనియర్ డాక్టర్ల నిరసనలు,ఆపై ఈరోజు ట్రైనీ డాక్టర్లు ప్రమాదవశాత్తు మరణించడం మళ్లీ పతాక శీర్షికల్లోకి తెచ్చింది. మహారాష్ట్రలోని పండరీకోడ తాలూకా ఆదిలాబాద్ నుండి 55 కి.మీ దూరంలో ఉంది, ఈ ప్రాంతంలో అనేక ధాబాలు ఉన్నాయి, ఇక్కడ జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలు తరచుగా వాహనాలను ఆపి, ఈ దాబాల వద్ద డ్రైవర్లు, ప్రయాణీకులు తింటుంటారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు,తెలిపారు.

# బాసర-కిర్గుల్(బి) రోడ్డుకు రోడ్డుకు మరమ్మత్తులు

**బాసర ,డిసెంబర్ 18 మేజర్ న్యూస్,**

బాసర మండలంలోని కిర్గుల్(బి) గ్రామం నుండి బాసరకు వెళ్లి రహదారి ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిని గుంతలమయంగా మారడం జరిగింది. దీంతో వాహనదారులకు గుంతల రోడ్డుతో ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇబ్బందులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ పెద్దకొండ్రు సుధాకర్ రెడ్డి,ఎంపిటిసి కరండే ప్రభాకర్ ఇరువురు గుంతలు పడి అధ్వాన్నంగా ఉన్న రోడ్డును మొరంతో మొరంతో పూడ్చి గుంతలను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్ మరియు ఎంపీటీసీలను అభినందించారు.



సూర్య



# అక్రమ వెంచర్ల పై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ముధోల్ వాసులు

ముధోల్,డిసెంబర్18, సూర్య మేజర్ న్యూస్



మండల కేంద్రమైన ముధోల్ లో ఎన్నో అక్రమ వెంచర్లు నిర్మిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానికులు పలువురు సోమవారం ప్రజావానిలో తహసీల్దార్ కి ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వెంచర్లు అమాయక ప్రజల పాలిట శాపంగా మారాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇట్టి విషయమై గతంలో ఎన్నో సార్లు గ్రామ కార్యదర్శికి తెలపగా వాటిని తొలగించడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని వాపోయారు. గ్రామంలోని నయాబాది లో సబ్ స్టేషన్ పక్కన, తహసీల్దార్ కార్యాలయం వెనుక ఇలా ఇంకెన్నో అక్రమ వెంచర్లు నిర్మించి బడాబాబులు నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.ఒకరిని చూసి ఒకరు ఇలా ఎన్నో అక్రమ వెంచర్లు నిర్మించి యదేచ్ఛ దందా నడుపుతున్నారన్నారు అక్రమ వెంచర్లలో అమాయక ప్రజలు ప్లాట్లు కొని మోసపోతున్నారని దానిని నిరోధించే పూర్తి బాధ్యత స్థానిక తహసీల్దార్, సంబంధిత శాఖ వారిదేనని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### అనుమతులు లేని వెంచర్లపై చర్యలు తీసుకుంటాం ...ఈఓ పోతన్న యాదవ్

అనుమతులు లేని వెంచర్లు ఎవరైనా నిర్మిస్తే వాటిని ఉపేక్షించేది లేదని ముధోల్ ఈఓ పోతన్న యాదవ్ అన్నారు.నిబంధనలు లేని వెంచర్లు నిర్మించిన వారికీ ఇదివరకే నోటీసులు అందించామని చివరి నోటీసు సైతం సోమవారం పంపామని తెలిపారు. నిర్దేశిత సమయం లోపల తగు పత్రాలు చూపని యెడల 3 రోజుల్లో వాటిని తొలగించడం జరుగుతుందన్నారు. ప్రజలు సైతం అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## అభివృద్ధి, సంక్షేమం అమలు దిశగా కాంగ్రెస్ పాలన

### -ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

### -కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

లక్షెట్టిపేట.. సూర్య మేజర్ న్యూస్

అభివృద్ధి, సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, విద్యా, వైద్యానికి ప్రాధాన్యతనిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని విశ్రాంతి భవన ఆవరణలో కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... వరి ధాన్యం చివరి గింజ వరకు ఐకేపీ కేంద్రాల ద్వారా కొంటామన్నారు. ఎవరైనా వడ్లు కట్ చేసినట్లయితే తనకు తెలియజేయాలన్నారు. పార్టీలకు అతీతంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే మహిళలకు ఫ్రీ బస్సు ప్రయాణంతో పాటు 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ని అమలు చేస్తున్నామన్నారు. సంక్రాతి లోపు మరోరెండు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. వానాకాలం పంటనుండి రైతుభరోసా పథకం అమలు చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్లను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. క్వింటాలు వారిదాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామన్నారు. మహిళా సాధికారత కోసం అన్ని పథకాలు మహిళల పేరిటనే ఇస్తామన్నారు.

పాఠశాలకు నూతన భవనం నిర్మిస్తాం.

అంతకుముందు ఆదివారం షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిన పాఠశాల భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. తాను చదువుకున్న భవనములో షార్ట్ సర్క్యూట్ కావడం దురదృష్టకరమన్నారు. త్వరలోనే నూతన భవనాన్ని నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నం మంగ, తహసీల్దార్ రాఘవేంద్ర రావు, ఎంపీడీవో నాగేశ్వర్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ నల్మాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, కౌన్సిలర్లు, చాతరాజు రాజన్న, రాందేని వెంకటేష్, లక్ష్మి, చింత సువర్ణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండీ ఆరిఫ్, జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్, గుత్తికొండ శ్రీధర్, రంజిత్ సింగ్, మాలేం చిన్నన్న, చిన్న వెంకటేష్, నలిమేల రాజు మడిపెల్లి స్వామి, , పింగళి రమేష్, నవాబ్ ఖాన్. తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించండి

### ...యాదగిరి సత్తయ్య

శ్రీరాంపూర్, డిసెంబర్ 18, సూర్య మేజర్ న్యూస్:

ప్రజాస్వామ్య పద్ధతిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్)రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు.సోమవారం ఎస్ఆర్పీ 3గనిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏరియా కార్యదర్శి నాతాడి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్లో వారు పాల్గొని మాట్లాడారు.గతంలో కూడా బిఆర్ఎస్ సింగరేణి యాజమాన్యం దాని అనుబంధ సంఘమైన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాజకీయ కుట్రతోని ఎన్నికల కాలయాపన నాలుగు సార్లు వాయిదా వేయించి, సామాజిక మార్పులు కనుమరుగైన ప్రభుత్వం గుర్తింపు కార్మిక సంఘం హోదా, అదే పద్ధతిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం దాని అనుబంధ సంఘమైన ఐఎన్టీయూసీ రాజకీయ కుట్ర తోనె వ్యవహరిస్తున్న కార్మిక సంఘాన్ని కార్మికుల ప్రశ్నించాలని కోరారు.కోల్ ఇండియా ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయుటకు కృషి చేస్తామని అన్నారు. అమూల్యమైన ఓటును కాగడా గుర్తుపై ఓటు వేసి సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ను ఆశీర్వదించాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ప్రమోషన్ పాలసీలు, అలవెన్సులపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇస్తున్నామని, కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన విద్య కార్పొరేట్ వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపినారు, కోల్ ఇండియా బొగ్గు గని కార్మికులకు మార్గదర్శిని డిక్షనరీ ప్రతి ఒప్పందం కూడా అమలు చేయుటకు కృషి చేస్తామన్నారు.సింగరేణి పరిశ్రమకు రావలసిన విద్యుత్ బొగ్గు బకాయిలను సంస్థకు చెల్లించే విధంగా తద్వారా నూతన బొగ్గు గనుల ప్రారంభం యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం కృషి చేస్తామని తెలిపారు.వేజ్ బోర్డ్ ఒప్పందం ప్రకారం ప్రకారం సింగరేణిలో ప్రతి కార్మిక కుటుంబానికి స్వచ్ఛమైన రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ద్వారా అందించేందుకు కృషి చేస్తామని,కార్పొరేట్ మెడికల్ బోర్డును ప్రక్షాళన చేసి గతంలో ఉన్న 1981 సర్కులర్ ప్రకారం వారసత్వ ఉద్యోగాల కొనసాగింపు కృషి చేస్తామని తెలిపారు.మారుపేర్లు మార్పిడి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని నోటరీ అఫిడవిట్ పరిష్కరించుటకు కృషి చేస్తామని తెలిపినారు ఈ సమావేశంలో బొంపల్లి రమేష్, కాంపల్లి తిరుపతి, పాగిడి శ్రీకాంత్, కే భీమయ్య, మంచాల రమేష్, రాకేష్, కాల్వ రాజు, శ్రీనివాస్, మేద వంశీకృష్ణ పాల్గొన్నారు

## ప్రజావాణికి గైర్హాజరైన పలు శాఖల అధికారులు

ముధోల్,డిసెంబర్18, సూర్య మేజర్ న్యూస్



మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి సోమవారం ప్రజావాణి తప్పకుండా నిర్వహించి నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాగానికి ఆదేశించింది. అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో పాల్గొని ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కారం అయ్యే విధంగా మార్గం చూపాలని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజావాణి నిర్వహిస్తున్న మండల కేంద్రమైన ముధోల్ లోని తహసీల్దార్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలు శాఖల అధికారులు గైర్హాజరయ్యారు. విద్యుత్ శాఖ, ఎంపీడీఓ, ఈజీఎస్,సీడీపీఓ,ఏపీఎం పలువురు అధికారులు గైర్హాజరావడం గమనార్హం.ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో నిరీక్షణతో ప్రజావాణిలో తమ సమస్యలు విన్నవిద్దామని వస్తుంటారు. అయితే ఇలాంటి కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు గైర్హాజరావడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ఆగ్రహిస్తున్నారు.రాబోయే రోజుల్లో నిర్వహించే ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## శాసన సభ్యులు డా పాల్వాయి హరీష్ బాబుకు స్వాగతం పలికిన విద్యార్థులు, అధ్యాపకులు

కౌటాల డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మొదటి సారిగా విచ్చేసిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబుకు స్వాగతం పలికిన పాఠశాల విద్యార్థులు మరియు అధ్యాపక బృందం. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు బాయో సైన్స్ పాటలు బోధించిన శాసన సభ్యులు డా పాల్వాయి హరీష్ బాబు. ఈ కార్యక్రమంలో ఎల్మూలే మల్లయ్య,రాజేందర్ గౌడ్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

### ...యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్

బెల్లంపల్లి డిసెంబర్ 18 సూర్య మేజర్ న్యూస్

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బెల్లంపల్లి ఆటో పాయింట్ వద్ద కు వెళ్లి ఆటో డ్రైవర్ల సమస్యలు అడిగి తెలుసుకున్న బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట రామ్ కుమార్ అనంతరం వారు ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ఆర్టిసి బస్సు ఉచిత బస్సు సౌకర్యం రాష్ట్రమంతా కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారు రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పరిస్థితిని స్థితిగతులను పరిగణంలోకి తీసుకొని మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అందరికీ ఇవ్వకుండా వికలాంగులకు విద్యార్థులకు 60 ఏళ్లు ఉన్న మహిళలక ఉచిత ప్రయాణం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తూ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు పూర్తిగా ఉచిత ప్రయాణం అందించకుండా మంచిర్యాల టు బెల్లంపల్లికి బస్ చార్జీ 40 రూపాయలు ఉంది రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులలో ఉన్న చార్జీలు పరిగణంలోకి తీసుకొని పూర్తిగా టిక్కెట్ లేని ప్రయాణం కాకుండా సగం బస్ చార్జీ టిక్కెట్ ఇస్తూ ప్రయాణం సాగించాలని విజ్ఞప్తి చేస్తూ ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డు బారిన పడక ముందే ఆలోచన చేసి ఆటో డ్రైవర్లని ఆదుకోవాలని నిరుద్యోగ భృతి కింద నెలకు పదివేల రూపాయలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.